TELUGU NEWS TIMES

# తెలుగు న్యూస్ టైమ్స్

జాతీయ దిన పత్రిక

12.01.2023 గురువారం


# ఘనంగా డబ్ల్యూటీఎఫ్ సంక్రాంతి వేడుకలు





విల్లివాకం న్యూస్: ప్రపంచ తెలుగు సమాఖ్య (డబ్ల్యూటిఎఫ్) ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ముందుగా మహిళా సభ్యులు ప్రార్థన గీతాన్ని ఆలపించారు. అనంతరం డబ్ల్యూటిఎఫ్ అధ్యక్షురాలు ఇందిరాదత్ స్వాగతోపన్యాసం చేస్తూ నేడు సంక్రాంతి సంబరాలు రెండవసారిగా ఇక్కడ జరుపుకుంటున్నామని, గతంలో హైదరాబాదులో నిర్వహించినట్లు తెలిపారు. తెలుగువారికి సంక్రాంతి పండుగ ఎంతో విశిష్టమైనదని వెల్లడించారు. ప్రార్థన గీతం ఆలపించిన మహిళలకు ఇందిరాదత్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో గాయని అరుణ శ్రీనాథ్ త్యాగరాజ స్వామి కీర్తన, జానపద గీతాలు, తెలంగాణ యాస పాటలు పాడి ఆహూతులను అలరించారు. అనంతరం జివి రావు ఆధ్వర్యంలో ప్రశ్నోత్తర కార్యక్రమం జరిగింది. తంబోలా క్విజ్ లో శ్రీ లక్ష్మి మోహనరావు డబ్ల్యూటిఎఫ్ సభ్యులు నలుగురు పాల్గొన్నారు. ఈ క్విజ్ లో బహుమతులను ప్రమీల, శ్రీలత, సుబ్బారావు, విజయలక్ష్మి, రవీంద్ర అందుకున్నారు. లక్కీ డిప్‌లో విజేతలుగా రమ, రాజ్ కుమార్, సర్వమంగళ నిలిచారు. సమాఖ్య సభ్యత్వం పొందడానికి దంపతుల మెంబర్షిప్‌ను ప్రకటించారు.



## టెండర్‌కు వ్యతిరేకంగా హైకోర్టు స్పందన

విల్లివాకం న్యూస్: చెన్నైలో ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ టెండర్‌కు వ్యతిరేకంగా హైకోర్టు స్పందించింది. ఈ పిటిషన్ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టీ రాజా, జస్టిస్ డీ భరత చక్రవర్తిలతో కూడిన తొలి ధర్మాసనం ముందుకు వచ్చింది. నవంబర్ 10, 2021 నాటి టెండర్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని ఆర్ నదియళగన్ అనే పిటిషనర్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ (జికా) రుణ సహాయంతో స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ కింద చెన్నై మెట్రోపాలిటన్ ఏరియా ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన టెండర్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలంటూ ఒక వ్యాజ్యం మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టీ రాజా, జస్టిస్ డీ భరత చక్రవర్తిలతో కూడిన తొలి ధర్మాసనం ముందుకు వచ్చింది. పిటిషనర్ ప్రకారం, చెన్నై మెట్రోపాలిటన్ ఏరియా ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేయడానికి ప్రతిపాదించిన ప్రాథమిక వ్యయం రూ. 660 కోట్లు, అయితే ప్రాజెక్ట్ వ్యయాన్ని రూ.900 కోట్లకు పెంచడానికి జిఓ జారీ చేయబడింది. అయితే, టెండర్ కేవలం రూ.436 కోట్లకే దక్కిందని నదియళగన్ అఫిడవిట్‌లో పేర్కొన్నారు.





మద్రాస్ విశ్వవిద్యాలయం, తెలుగు శాఖ- బుధవారం సాయంత్రం సంక్రాంతి పండుగ వేడుకల దృశ్యం

– టీ నగర్ న్యూస్

## భగవాన్ మహావీర్ ఫౌండేషన్ అవార్డులు

విల్లివాకం న్యూస్: భగవాన్ మహావీర్ ట్రస్ట్ పేదలకు వెనుకబడిన వారికి నిస్వార్థ సేవలు అందిస్తున్న వ్యక్తులను, సంస్థలను సత్కరిస్తున్నట్లు సంస్థలకు ఆ సంస్థ ప్రతినిధి టీఎస్ కృష్ణమూర్తి బుధవారం ఏర్పాటైన సమావేశంలో వెల్లడించారు. ప్రస్తుతం 26వ సారిగా ఈ అవార్డులకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇందులో అహింసకు సంబంధించి న్యూఢిల్లీ ధ్యాన్ సంస్థ, విద్యకు వెస్ట్ బెంగాల్ కు చెందిన గిరిజన స్నేహితులు, వైద్యానికి సంబంధించి చత్తీస్ఘర్ కు చెందిన జన స్వస్త్య సహాయక్, సామాజిక సేవకు సంబంధించి మేఘాలయకు చెందిన నాంగ్ స్తాయిన్ ప్రజాసేవ కేంద్రం ఎంపికైనట్లు తెలిపారు. తమ ఫౌండేషన్ ప్రారంభించినప్పటి నుంచి నిస్వార్థ సేవలలో పాల్గొన్న 84 మంది అవార్డు గ్రహీతలను గౌరవించినట్లు ఫౌండేషన్ ట్రస్ట్ వినోద్ కుమార్ తెలిపారు. వ్యవస్థాపక ట్రస్టీ ఎస్ సుగాల్చంద్ జైన్ మాట్లాడుతూ 26వ మహావీర్ అవార్డులను పొందే ఒక్కొక్కరికీ అవార్డుతో పాటు 10 లక్షల నగదు బహుమతిని, ప్రశంసా పత్రాన్ని అందజేయనున్నట్లు తెలిపారు.





## విడిభాగాల దుకాణంలో మంటలు

గిండీ న్యూస్: మోటార్ విడిభాగాలు విక్రయిస్తున్న దుకాణంలో మంటలు చెలరేగాయి. వెంబక్కం తాలూకా తూసి గ్రామానికి చెందిన వ్యక్తి ఢిల్లీ బాబు. ఇతనికి మాంగళ్ కూట్రోడ్‌లో మోటార్ విడిభాగాలు విక్రయించే దుకాణం ఉంది. ఎప్పటిలాగే మంగళవారం రాత్రి కూడా డిల్లీబాబు దుకాణానికి తాళం వేసి ఇంటికి వెళ్లాడు. ఈ స్థితిలో నిన్న తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో డిల్లీబాబు దుకాణం ఒక్కసారిగా మంటలు వ్యాపించి దగ్నమైంది. సమాచారమందుకున్న ఢిల్లీ బాబు దుకాణానికి వెళ్లి మంటలను ఆర్పే ప్రయత్నం చేశాడు. దీంతో ఆయన సెయ్యూర్, కాంచీపురం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. అయితే షాపులోని వస్తువులన్నీ కాలిపోయాయి. విద్యుత్ లీకేజీ కారణంగా మంటలు చెలరేగి ఉండవచ్చని చెబుతున్నారు. తూషి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.